విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 29 సెప్టెంబరు, 2024. 4 పేజీలు

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు: ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు, వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ షఫీ మాలిక్ , డీటీ అశోక్ వర్ధన్, టిడిపి, బిజెపి, వైయస్సార్ కాంగ్రెస్, బిఎస్పీ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, రాజేష్, మురళీధర్ రెడ్డి, శ్రీరామ్, పుష్పాంజలి తదితరులు ఉన్నారు

సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద జిల్లాకు కేటాయించిన

లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద ఉద్యాన వన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి తీసుకోవలసిన చర్యల పై మైక్రో ఇరిగేషన్ అధికారులు మరియు మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరానికి 10వేల500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సౌకర్యం సౌకర్యం కల్పించ డానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది అన్నారు. అయితే ఇప్పటి వరకు8వేల161 హెక్టార్లల భూములను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ అధికారులు 1523 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అందించడానికి ప్రాథమిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో 147 మంది రైతులకు సంబంధించి 240 హెక్టార్లలో ఉద్యాన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం అందించ డానికి నాన్ సబ్సిడీ నగదును జమ చేయడం జరిగింది అన్నారు. మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వంఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అన్నారు. మైక్రో ఇరిగేషన్ కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య తరిస్తుందని ఆయన చెప్పారు. సమయం తక్కువ ఉన్నందున మైక్రో ఇరిగేషన్ లక్ష్యాలను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మైక్రో మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉదయగిరి సర్కిల్ కార్యాలయం తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయం తో పాటు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్ల పరిధులు, భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీసు స్టేషన్స్ మ్యాప్స్, చార్టలను, రిసెప్షన్ గదిని పరిశీలించారు. ఆవరణంలో పచ్చదనం పెంచాలని సూచించి, స్టేషన్స్ పరిధిలో ఉన్న హైవే, నేర శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించిన ఆయన రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశాలు జారీ చేశారు. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు. పోలీస్ అధికారులు తెలిపారు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు పోలీస్ సిబ్బందితో సహా వాహన దారులు హెల్మెట్ తప్పక ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అనుమానా స్పద మరణాలు, మహిళా సంబంధిత కుటుంబ తగాదాలు, మిస్సింగ్ కేసులలో సత్వరమే స్పందించాలన్నారు. నమోదైన కేసులలో దర్యాప్తు వేగ వంతం చేయాలని ఆదేశించి, పలు సూచనలు చేశారు. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించాలన్నారు. .పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ లు, సస్పెక్ట్ లు లు పాత నేరస్తులపై నిఘా పెంచాలలన్నారు. ఆయా పరిధిలోని గ్రామాలను సందర్శించి, ప్రజలతో మమేకమై, గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి అవగాహన కల్పించాల న్నారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి వారి యొక్క గ్రీవెన్స్‌ను అడిగి, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్శనలో ఎస్బి డిఎస్ పి శ్రీనివాసరావు సీఐ వెంకటరావు ఎస్సై ఇంద్రసేనారెడ్డి పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పక్కా గృహాల నిర్మాణం చెల్లింపులపై అపోహలు వద్దు

జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్

విశాలాంధ్ర-బిట్రగుంట: జిల్లాలో వివిధదశలలోఉన్న పక్కాగృహాల నిర్మాణం డిసెంబర్ 25 నాటికి పూర్తి చేసుకోవాలని ఆపై కేంద్ర ప్రభుత్వం నుండి గృహ నిర్మాణానికి ఇచ్చే నిధులు నిలుపుదల అవుతాయని, తదుపరి రాష్ట్ర ప్రభుత్వం, లేదా సొంత నిధులతో ఇల్లు నిర్మించుకోవలసి వస్తుందని నెల్లూరు జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ తలపల వేణుగోపాల్ తెలిపారు. శనివారం బోగోలు తాసిల్దార్ కార్యాలయం వెనక వైపు ఉన్న జగనన్న లేఅవుట్ ను గృహ నిర్మాణ శాఖ ఈఈ మాధవరావుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారిన ప్పటికీ ఇళ్ల నిర్మాణం చెల్లింపులలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుగుతాయని, చెల్లింపులలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకునివస్తే సత్వర పరిష్కారం చూపుతామన్నారు. తమ సంస్థ కేంద్ర కార్యాలయం వద్ద 700 కోట్లు నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో 89వేల ఇల్లు నిర్మించాల్సి ఉండగా 22,000 మాత్రమే పూర్తయ్యాయని 38,700 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇంత వరకు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు మరల తిరిగి కొత్తగా ఇలు మంజూరు కాదని ఒకసారి ఆధార్ తో అనుసంధానమైన తరువాత మరలా ఇల్లు మంజూరు చేయడం కుదరదన్నారు. ఈ విషయాన్ని గమనించి లబ్ధిదారులు డిసెంబర్ 25 నాటికి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పై కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి గోవిందరావు, ఇంజనీరింగ్ సహాయకుడు షర్మిష్ట, భాస్కర్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

-పోర్ట్ సిఈఓ జగదీష్ పటేల్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సిఈవో జగదీష్ పటేల్ తెలిపారు.శనివారంకృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన "స్వచ్ఛత హి సేవ"కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు దేశం మొత్తం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛత్విసేవ" కార్యక్రమాన్ని పోర్టులో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు అలాగె పాలిస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోని మొక్కలు పెంపకం చేపట్టి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాల్లో క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకోవాలని సూచించారు. పోర్టులో ఇప్పటికె పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకంతో పాటు వాటి సంరక్షణ కు ప్రత్యేకంగా ఒక విభాగం పనిచేస్తుందని వివరించారు. స్వచ్ఛత్ హిసేవా కార్యక్రమాలో భాగంగా పోర్టులో పలు ప్రాంతాల్లో వ్యర్థాలను తొలగించి ఆయా ప్రాంతాల్లో అదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్ ,సి ఓఓ రాజన్ బాబు మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడుకోవాలంటూ ఉద్యగులు పోర్టులో ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు ఈహెచ్ ఎస్ మేనేజర్ బొల్లా శ్రీను, వెంకటేష్ భాస్కరన్, మృత్యుంజయరామ్, గంగా సతీష్, కె.రాంబాబు ,ఎం శ్రీనివాస్ రావ్,వివిధ విభాగాలు హెచ్ఓడీలు ఉద్యోగులు, పాల్గొన్నారు.

ఉత్తర కాలువకు నీటి విడుదలపై

ఆనంకు కాకర్ల అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ఆత్మకూరు నియోజక వర్గాలలో కొన్ని మండలాలగుండా వెళుతున్న ఉత్తర కాలువకు తాగు నీరు అవసరాలకు నీటిని విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి రామ నారాయణరెడ్డికి, ప్రభుత్వఅధికారులకు ధన్యవాదాలు తెలిపిన ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్. సోమశిల ప్రాజెక్టు నుండి విడుదల చేసిన నీరు, ఎంత దూరం వచ్చిందో ఎస్.ఈని అడిగి తెలుసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పర్యవేక్షిస్తు న్నారు. కాకర్ల సురేష్ సోమవారం జరిగిన ఈ చర్చ సమావేశంలో ముందుగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని ఎమ్మెల్యే కాకర్లసురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సుధీర్ పై చర్యలు తీసుకోవాలి

బాధితురాలు కత్తుల వనజ ఆవేదన

విశాలాంధ్ర-కావలి: బంగారు తక్కువ రేటుకు ఇప్పిస్తానని కోటి యాభై లక్షల రూపాయలు తీసుకుని మోసగించిన దేవరకొండ సుధీర్ రెడ్డి, అలియాస్ అజయ్ కుమార్ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితురాలు కత్తుల వనజ తన ఆవేదంలో వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 2012వ సంవత్సరంలో విజయవాడలో గౌరీ శంకర్ జ్యూవెలరీ పేరుతో బంగారు వ్యాపారం చేస్తున్న మమ్మల్ని తక్కువ రేటుకు బంగారం ఇస్తానని కోటి యాభై లక్షలు కావలికి చెందిన దేవరకొండ సుధీర్ రెడ్డి తీసుకొని బంగారు ఇవ్వకుండా మోసగించారని ఆ తరువాత విజయవాడలో కేసు కూడా నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ చేయించామని తెలిపారు. అయితే ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి న్యాయం చేస్తారని 2017 సంవత్సరంలో కలవడం జరిగిందన్నారు. ఆయన ఈ కేసు కు సంబంధించి వైసీపీ సీనియర్ నాయకులు ఏయంసీ మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డికి అప్పచెప్పా రన్నారు. అనంతరం ఆయన డిఎస్పి కార్యాల యానికి మమ్మల్ని పిలిపించి ఆయన లోపలికి వెళ్లి వచ్చాక మమ్మల్ని అసభ్య పదజాలాలతో దూషించి వికలాంగుడైన మా భర్తను అనరాని మాటలతో దుర్భాషలాడి నాపై కూడా మిస్ బిహేవ్ చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం మేము తిరిగి విజయవాడకు వెళుతుండగా మా కారు వెనుక ఆయన మనుషులతో బెదిరించి మరొకసారి కావలికి వస్తే చంపేస్తామని బెదిరించారన్నారు. ఆ తర్వాత సుకుమార్ రెడ్డి అన్న మాటలకు నా భర్త రాజ రమేష్ మనోవేదనతో హార్ట్ టాక్ తో చనిపోయారన్నారు. అనంతరం ఏమి చేయలేక ఉండగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో నాకు జరిగిన అన్యాయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కావలి జనసేన పార్టీ ఇంచార్జ్ అలహరి సుధాకర్ ను, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని కలిసి విషయం తెలియజేయడం జరిగిందన్నారు. అయితే దేవరకొండ సుధీర్ రెడ్డికి మన్నెమాల సుకుమార్ రెడ్డికి సంబంధం ఏంటో తెలియటం లేదన్నారు. నా డబ్బులు రాకపోవడానికి కారణం కుమార్ రెడ్డి అన్నారు. అలానే నా భర్త చావుకు కూడా ఆయనే కారణమని తెలియ జేశారు. ఈ విషయం పై కావలి డిఎస్పీని కలవడానికి ప్రయత్నించగా ఆయన ఆఫీస్ లో లేరని బయట డ్యూటీలో ఉన్నారని తెలిసిందన్నారు. మరలా కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై మాకు నమ్మకం ఉందని ఉన్నతాధికారులు నా కేసును పరిశీలించి నాకు న్యా యం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో ఆమె కుటుంబ సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

శ్రీ పెంచలకోన క్షేత్రంలోస్వామివారికి

సహస్ర దీపాలంకరణ సేవలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం,గం.10.30. కి శ్రీవార్లకు కళ్యాణోత్సవం, మరియుసాయంత్రం గం.5.30 లకు చెంచులక్ష్మీ, ఆది లక్ష్మి సమేత నరసింహ స్వామి వా రికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చ కులు,వేదపండితుల మంత్రోచ్ఛరణ లతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలం కరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు.

కాశీపాలెం మార్కెట్ పునరుద్ధరణకు చర్యలు

నగరప్రజలకు అందుబాటులో రానున్న పాత మార్కెట్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చి నగరంలోని కాశీపాలెం మార్కెట్కు గతంలో ఓ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉండేది.ఇప్పటి సూపర్ మార్కెట్లో అన్ని వస్తువులు ఒకేచోట సులభంగా ఎలా అందుబాటులో ఉంటున్నాయో అలాగే గతంలో కాశీపాలెం మార్కెట్లో కూడా పచారీలు నుంచి పచ్చి సరుకు వరకు అన్ని అందుబాటులో ఉండేవి. కూరగాయలు చేపలు మాంసం ఇతర సామాగ్రి వస్త్రాలు,ఒకటి ఉంది ఒకటి లేదు అనుకుండా అన్ని అవసరాలు ఒకేచోట తీరే వెసులుబాటు ఉండే మార్కెట్ గా చారిత్రక నేపథ్యం ఉన్న కాశీపాలెం మార్కెట్ . అయితే నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఈ మార్కెట్ ను పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచన లో ఉన్నట్లు తెలుస్తోంది.బుచ్చి నగరం విస్తరించింది అందులో జనసాంద్రత పెరిగింది దింతో ప్రతి అవసరానికి నగరంలో కి రావాలంటే దూరమవుతుంది అందుకే పాత ఊరు, కాశీ పాలెం,బేల్దారి పాలెం, రామకృష్ణ నగర్, మంగలి కట్ట కోదండరామపురం, జగనన్న లేఔట్లో నివసించే ప్రజలకు అందుబాటులో ఉండి దగ్గరలో ఉండగలిగిన మార్కెట్ ను పునరుద్ధరించుటకు ఇ మార్కెట్ అనువుగా ఉంటుంది అని తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి కాశీ పాలెం మార్కెట్ పునరుద్ధరణకు చర్యలు కావించినట్లు తెలిపారు కార్యక్రమంలో సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా గణపతి హోమం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తిరుమలలో లడ్డు నాణ్యతల పరిశీలించేందుకు యంత్రాలను కొందాం ప్రాయశ్చిత్త దీక్ష ద్వారా ప్రజలకు కీడు అంటకుండాం కాపాడుకుందాం. నిత్యం భగవత్ సన్నిధిలో పూజలు చేసే వేద పండితులు సైతం తమ ప్రార్థనలో ప్రాయశ్చిత్త మంత్రాలు పటిస్తూ ప్రజలకు ఏ హాని కలగకుండా ప్రార్థనలో వేడుకుంటుంటేమత కలహాలు లేవనెత్తి వైసిపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది అని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. కలుషితమైన నెయ్యి ద్వారా తిరుమల లడ్డు అపచారం జరిగింది.ఈ అపచారాన్ని మన్నించమంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా నెల్లూరులో ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున ఆధ్వర్యంలో నెల్లూరు మూలాపేట నందు గణపతి ప్రాయశ్చిత్త హోమం జనసేన నాయకులు జరిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్,జనసేన నాయకులు సుజయ్,రుషి,జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, రవీ, గీత వైభవ్ ట్రస్ట్ చైర్మన్ నజీర్, రామిరెడ్డి,కొట్టె వెంకటేశ్వర్లు, హరి రెడ్డి,కృష్ణా రెడ్డి, మార్కెట్ సురేష్, సి రాము, ఐటీ చరణ్, వెంకటేశ్వర్లు,చంటి,శ్రీకాంత్ సుభాషిణి, సూరి, నందిని, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వ సహాయ సహకారాలు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందుతాయని నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం 1,2 సచివాలయాల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ కిషోర్ పేర్కొన్నారు. ఒకటి రెండు డివిజన్ల పరిధిలోని ద్వారకా నగర్ రెండో సచివాలయంలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. కృష్ణ కిషోర్ మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేవారు త్వరగా పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అమెనిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు

అక్కచెరువుపాడులో మన ఇల్లు మన గౌరవం

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు రూరల్ నియోజకవర్గం కార్పొరేషన్ పరిధిలోని అక్కచెరువుపాడులో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు టిపిఆర్ఓ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టి పి ఆర్ ఓ బాలకృష్ణ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి ఆఖరి లోపల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులు సత్వరమే పనులు నిలిచిపోయిన ఇళ్ల పనులను తిరిగి ప్రారంభించి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు కృష్ణ కిషోర్, సునీల్, రవి, కార్పొరేషన్ హౌసింగ్ విభాగం సిబ్బంది, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో శిక్షణ

విశాలాంధ్ర-కలువాయి : శనివారం కుల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో బ్రహ్మర్షి పితామహా సుభాష్ ప్రతిజీ దివ్య ఆశీస్సులతో ధ్యానం చేయడం ఎలా అనే అం శంపై పిరమిడ్ ధ్యాన మందిరం నిర్వాహకులు చెన్నై నుండి వచ్చిన రాణి మరియు భారతి ఆధ్వర్యంలో కుల్లూరు కళాశాల విద్యార్థి, విద్యార్థులకు ధ్యానం చేసే పద్ధతి ఏంటి ధ్యానం చేసే కాలము మరియు ధ్యానము వల్ల కలిగేటువంటి లాభాలను మరియు ధ్యానం చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడంలోనూ ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్క విద్యార్థి ధ్యానం చేస్తే తనలో దాగి ఉన్న శక్తిని ఉత్తేజపరిచి విజయం సాధిం చగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ టి జె కిషోర్ మరియు కలువాయి మండలం నిర్వాహకులు శివకుమార్ మరి యు అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బిడ్డ ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరం:సిడిపిఓ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని జువ్వలదిన్నె, కొండ బిట్రగుంట గ్రామాలలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు గర్భవతులకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సౌజన్య ఆధ్వర్యంలో ఆయా సెక్టార్ల పర్యవేక్షణ అధికారులు సుభాషిని, కోటేశ్వరి పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డపుట్టిన తరువాత ఆరునెలల నుండిఏడు సంవత్సరాలవరకు ఇంటిలో అందుబాటులోదొరికే ఎక్కువ పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని బిడ్డకు అందించడంవలన వ్యాధి నిర్వాచకశక్తి, మానసిక ఎదుగుదల, లభిస్తుందన్నారు. పై కార్యక్రమంలో ఆయా సెక్టార్ల అంగనవాడి కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సుమారు నెలరోజుల పాటు జరిగిన పౌష్టికాహార మహోత్సవాల కార్యక్రమం శనివారం ముగిసింది. మండలంలో ముత్తుకూరు, పంటపాలెం, పెడతా పోలూరు సెక్టార్ల పరిధిలో సూపర్వైజర్లు అమ్మనమ్మ, సుబ్బమ్మ, మంజుల ఆధ్వర్యంలో పై మూడు సెక్టార్లలో కార్యక్రమం నిర్వహించారు. ముత్తుకూరులోని కట్ట కింద గిరిజన కాలనీలోని అంగనవాడి కేంద్రంలో జరిగిన పౌష్టికాహారం మాసోత్సవాల కార్యక్రమంలో సూపర్వైజర్ అమ్మనమ్మ గర్భవతులు బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ముత్తుకూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు అమర్నాథ్ నాయుడు పాల్గొన్నారు.

ఉరి కొయ్యను ముద్దాడిన భగత్ సింగ్

విశాలాంధ్ర- కావలి : కావలి విప్లవకారుడు స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా కావలి జనతాపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన.ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు దేశ స్వాతంత్ర్య కోసం బ్రిటీష్ ముష్కరులను తరిమికొట్టిన అగ్రగణ్యుడు భగత్ సింగ్ ప్రథమునిని దేశంలో ఆకలి మంటలతో కోట్లాది మంది ప్రజలు అలమట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం అంటే విద్య వేద్యం ఉపాధి స్వేచ్ఛ సమానత్వం వసతులు దేశ ప్రజలకు సమానంగా అందినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం అని భగత్ సింగ్ కలలు కన్నరని గుర్తు చేశారు నేడు దేశంలో మతోన్మాద శక్తులు విచ్చలవిడిగా దేశ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమానికి సిపిఐ కావలి పి బోస్ కె నరసింహారావు తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు

ఇరిగేషన్ ఆస్తుల పరిరక్షణ బాధ్యత మీదే: కాకర్ల సురేష్

భావితరాలకు ఇరిగేషన్ ఆస్తులను అందించాలి. గుండె మడగల రిజర్వాయర్ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి: భావితరాలకు ఇరిగేషన్ ఆస్తులను అందించాలని, వాటి పరిరక్షణ బాధ్యత తీసుకొని రక్షణగా నిలిచి ఆస్తులను కాపాడాలని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఇరిగేషన్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం నెల్లురులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఇరిగేషన్ శాఖ ఈ ఈ ఆర్ వెంకటేశ్వర్లు డిఇలు కే చంద్రమౌళి టీ రమణ రావు ఏఈలు సిహెచ్ వేణు కే సురేష్ ఓ మహేంద్ర వై వెంకటసుబ్బయ్య లతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులు ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు భవిష్యత్తులో మనం చేయబోయే కార్యక్రమాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుండె మడగల రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా గండిపాలెం గేట్లు పరిస్థితి వెలుగొండ ప్రాజెక్ట్ వివరాలు, సోమశిల హై లెవెల్ పేస్ టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటికి ఏమైనా అడ్డంకులు ఉంటే ఇరిగేషన్ శాఖ మంత్రితో మాట్లాడి క్లియర్ చేస్తానని తెలిపారు. జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అక్రమ గ్రావెల్ అరికట్టడంతో పాటు చెరువు కాలువలు ఆక్రమనకు గురి కాకుండా చూడాలన్నారు. చెరువుల ఆస్తులను కాపాడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. వర్షాకాలం వస్తున్నందున బలహీనంగా ఉన్న చెరువు కట్టలను గుర్తించి వాటి పనులు జరిగేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వర్షపు నీటిని వడిచి పట్టి చెరువులలోకి వచ్చేలా పనులు జరగాలన్నారు. తద్వారా వ్యవసాయం కుంటు పడకుండా ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతహి సేవా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం స్వచ్ఛతహి సేవాకార్యక్రమంలో రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ప్రత్యక్ష పర్యవేక్షణలో డోజర్‌తో కాలేజి ప్రాంగణం లో చెత్త, పిచ్చి మొక్కలు,గెడ్డిని తొలగించి పరిశుభ్రం చేసారు.

తిరుపతి లడ్డులో ఎలాంటి కల్తీ జరగలేదు: పరిటాల

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు కందుకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్ర. మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు వ లేటిరి పాలెం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి ఆధ్వర్యంలో శనివారం శివాలయంలో కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. తిరుపతి లడ్డు విషయంలో ఎలాంటి కల్తీ జరగలేదని తెలుగుదేశం పార్టీ వందరోజు పరిపాలనలో చెప్పిన వాగ్దానాలు నెరవేర్చలేక తిరుపతి లడ్డుని తెరపై తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్త గోపి పొట్టెల అంజయ్య గోళ్ళ సతీష్ ఈరాల్లరామయ్య గుత్తా ఆంజనేయులు సప్పిడి రాధాకృష్ణ పెయ్యల ఆంజనేయులు నల్లగట్ల బ్రహ్మయ్య. ఓంకారం పందిళ్ళ హరికృష్ణ.హరిబాబు కూచిపూడి రజిని దుద్దూర్ అనిల్ సల్లా బాలాజీ పరంధామయ్య కూచిపూడి బ్రహ్మయ్య దాసరి శ్రీకాంత్ పిన్ని అంజయ్య సిపినాపి.మల్లికార్జున తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఘాట్ రోడ్డులో వాహనం బోల్తా

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు రాజంపేట ఘాట్ రోడ్డులో రాపూరు నుండి 14 కిలో మీటర్లు చిట్వేలి సరిహద్దు ఘాట్ రోడ్డులో రాజంపేట నుండి కావలికి వాటర్ బాటిల్స్ లోడ్‌తో ఐచర్ వాహనం ఏపి26 టిఎఫ్1499 నెంబరుగల వారి అదుపుతప్పి బోల్తాపడింది. డ్రైవర్, క్లీనర్లు క్షేమంగా బయటపడ్డారు. రాపూరు ఫైరింజ న్‌కు సమాచారం అందడంతో ఎటు వంటి ప్రమాదం జరగకుండా నీటిని స్ప్రే చేశారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర:- మనుబోలు: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉంటాయని మనుబోలు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ రమణమ్మ తెలిపారు. శనివారం పోషకాహార మహోత్సవాల కార్యక్రమం మనుబోలు మండలంలోని బద్వేల్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా వారి ఆయుష్ కూడా పెరిగే అవకాశాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చందన, ఉపాధ్యాయులు సురేష్, అంగన్వాడీ కార్యకర్తలు: రాదా,ఉమా ,రమణమ్మ, వై రమణమ్మ ,సుబ్బమ్మ, ముత్యాలమ్మ ,కల్పన, సంపూర్ణ, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార మహోత్సవాలు: సిడిపిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: కందుకూరు ప్రాజెక్ట్ వలేటివారి పాలెం 2సెక్టార్‌లో సీడీపీఓ శర్మిష్ట అధ్యక్షతన పోలినేని పాలెం జెడ్ ఉప్పలపాడు అంగన్వాడీ సెంటర్ లో పౌష్టికా హార మాసోత్సవంలో భాగంగా స్కూల్ పిల్లలతో సైకిల్ ర్యాలీ, స్కూల్‌లో మొక్కలు నాటడం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీడీపీఓ సూపర్వై జర్ సునీత, హెచ్ఎంకె సామ్యూల్, టీచర్ నిర్మల దేవి, ఏ డబ్ల్యు డబ్ల్యు అరుణ, హెచ్ డబ్ల్యు అమీనా.లక్ష్మీ. రాధా. జ్యోతి ఏ డబ్ల్యు డబ్ల్యు ఎస్ జి డబుల్ హెచ్ కృష్ణవేణి. స్కూల్ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే లడ్డు డ్రామా :జడ్పిటిసి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాజకీయ లబ్ధికోసం ఎన్‌డిఏ ప్రభుత్వం లడ్డు డ్రామా ఆడుతుందని స్థానిక జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజ నేయులు పేర్కొన్నారు శనివారం స్థానిక పట్టణంలోని శివాలయంలో నియోజ కవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై టిడిపి కూటమి చేస్తున్న దుష్ప్రచారాలను ఖండిస్తూ శివాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి ఉప సర్పంచ్ ముత్తుజ మాజీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని సర్పంచ్ గౌస్ మోదిన్ మాజీ సర్పంచ్ అంకుల్ రెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే లడ్డు డ్రామా

విశాలాంధ్ర -మనుబోలు: రాజకీయ లబ్ధి కోసం ఎన్ డి ఏ ప్రభుత్వం లడ్డు డ్రామా ఆడుతుందని మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన మనుబోలు విష్ణు దేవాలయ ఆలయంలో పూజలు నిర్వహించి లడ్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలేసుని లడ్డుపై దుష్ప్రచారం చేస్తూ డైవర్షన్ పొలిటిక్స్‌కి సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్పడుతున్నారని విమర్శించారు. తిరుమల కొండకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వెళ్లాలంటే డిక్లరేషన్ ఇవ్వాలని నూతన పద్ధతిని తీసుకొని రావడం సమంజసం కాదని అన్నారు. అనంతరం దాసరి భాస్కర్ గౌడ్ జగన్మోహన్ రెడ్డి తిరుమల లడ్డుపై వస్తున్న దుష్ప్రచారం కూటమి ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుడుముల వెంకట రమణయ్య గౌడ్, దువ్వూరు సుధాకర్ రెడ్డి, ఏలూరు భాస్కర్ రెడ్డి, వేణు, కోటేశ్వరరావుగౌడ్, నవకోటి, తుపాకిల గిరి, నాగమణి పాల్గొన్నారు.

మధుకి జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు,ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావుకి శనివారం చిలకలూరిపేటలోని దత్త సాయి సన్నిధి యందు శ్రీ షిర్డీ సాయిబాబా 189 వ జన్మదినం సందర్భంగా జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి చిలకలూరిపేట శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు సమక్షంలో శ్రీసాయి మహానుభావా జాతీయ ఉత్తమ సేవ పురస్కారం అందుకోవడం జరిగింది. అవార్డు గ్రహీత దామ మధుసూదన రావు మాట్లాడుతూ మహానుభావా అవార్డుకు తనను ఎంపిక చేసిన పూసపాటి బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతి పొందిన పలువురికి సంయుక్త సేవా సంస్థ ద్వారా ఘన సన్మానం చేశారు.

కలుగోల శాంభవి ఆలయంలో ఆధ్వర్యంలో పూజలు

విశాలాంధ్ర-కావలి : తిరుమల పవిత్రతను, లడ్డూ ప్రసాదం విశిష్టతను చంద్రబాబు నాయుడు అపవిత్రం చేసినందుకు ఆ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మరియు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు అనగా శనివారం కావలి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కలుగోళ శాంభవి అమ్మవారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన కావలి పట్టణ మరియు రూరల్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాహిత్య సామాజిక ఉద్యమకారుడు

మహాకవి గుర్రం జాషువా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మహాకవి, కవికోకిల, విశ్వనరుడు గుర్రం. జాషువా 129వ జయంతి సందర్భంగా కందుకూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాషువా సాహిత్య సాంస్కృతి సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జాషువా పుట్టుకలోనే సామాజిక విప్లవం ఉంది. కుల కట్టుబాట్లను ఎదిరించి అసమానతలు, వివక్షతలపై సాహిత్య యుద్ధం సాగించిన యోధుడు మహాకవి గుర్రం జాషువా అని అన్నారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణమాల అయ్యన్న మాట్లాడుతూ జాషువా సాహిత్యంలో జీవితానికి సంబంధించిన అనేక విషయాలు క్రోడీకరించబడి ఉన్నాయని సత్యహరిచంద్ర లాంటి పద్యాలు ప్రజలకు కంఠస్థం అయ్యాయని అన్నారు. సచివాలయం కన్వీనర్ షేక్ రహీం మాట్లాడుతూ జాషువా రచనలు గబ్బిలం, ఫిరదౌసి,ముంతాజ్ మహల్, బాపూజీ లాంటి రచనలు ప్రసిద్ధమైనవి అని ఆ మహాకవిని తలచుకొనుట ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ముందుగా మహాకవి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జనార్దన స్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, యువజన రాష్ట్ర నాయకులు గణేషం గంగిరెడ్డి,జిల్లా కార్యదర్శి చీమల వెంకట రాజా, సచివాలయం కన్వీనర్ జిల్లెల్లమూడి కోటేశ్వరరావు, దివ్యాంగుల జిల్లా కార్యదర్శి మల్లెబోయిన శివకుమార్,విజయ్,ప్రసన్న కుమార్,మహేష్, వెంకట్రావు, పివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కావలి : సమాజములో పిచ్చికుక్క కాటు వలన కలుగు రేబిస్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని కావలి పశువైద్య శాల ఏ.డి డాక్టర్ కామేశ్వరరావు తెలిపారు. శనివారం కావలి పశువైద్యశాల ఆవరణలో నిర్వ హించిన "ప్రపంచ రేబీస్ దినోత్సవం" సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేబీస్ వ్యాధి ప్రాణాంత కమైనదని,ఇది పిచ్చి కుక్క కాటు వలన రేబీస్ వైరస్ కలిగిన జంతువులు కరవడం లేదా గాయాలపై నాకడం వలన రేబీస్ వ్యాధి సంభవిస్తుందని తెలిపారు. యాంటీ రేబీస్ టీకాలు 0, 3, 7, 14 మరియు 28 వ రోజు తప్పని సరిగా వేయించా లన్నారు. ఎం. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ జంతు సంరక్షకులు పశు వైద్యంపై అవగాహన పెంచుకొని జంతు వులను సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో పశువైద్య శాల అభివృద్ధి కమిటీ సభ్యులు యం. మాలకొండారెడ్డి, సి. బండి విజయకుమార్, కోటేశ్వ రరావు, పెంపుడు జంతువుల యజమానులు ఇందులో పాల్గొన్నారు.

ఉద్యమంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ సూర్యతేజ,10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ కమాండింగ్ ఆఫీసర్గణేష్ గౌదన్గవే ఆదేశాల మేరకు ెకఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల,బివినగర్, సెకండ్ ఆఫీసర్గుండాల నరేంద్రబాబు, మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్, వెంగళరావు నగర్ సెకండ్ ఆఫీసర్ సివినాగరాజుల ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులతో కలసి ఇరుకళల పరమేశ్వరి దేవాలయం దగ్గర గణేష్ఘాట్, స్వర్ణాల చెరువు పరిసర ప్రాంతాలను కెఎన్ఆర్ నగరపాలకఉన్నతపాఠశాల,మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ వెంగళరావు నగర్ ఎన్‌సిసి క్యాడెట్లు అక్కడ గల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి ఆ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ ప్రజలందరూ మన ఇంటి పరిసరాలతోపాటుమన గ్రామాన్ని, వార్డును, జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకతను సామాజిక బాధ్యతను తెలియజేసేందుకు వారికి ఒక అవగాహనను కల్పించేందుకు చైతన్యాన్ని, స్ఫూర్తిని రగిలించడానికి స్వచ్ఛతాహి సేవకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మనదేహాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందరి ఆరోగ్యానికి పరిశుభ్రమైన పరిసరాలే కారణమని అన్నారు.గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత దేశం సాకారం కావాలంటే ప్రతి రోజూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిరంతరం నిర్విరామంగా నిర్వహించడం జరగాలని అలా నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి పెట్టీ ఆఫీసర్ ఈశ్వరావు, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

సిట్ కాదు సిబిఐ విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: తిరుపతి లడ్డు తయారీలో ప్రమాణాలు పాటించలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్ దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పాడని అయితే సిట్‌తో కాదు సిబిఐతో విచారణ జరిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని మాజీ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని కప్పల దరువులో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుపతి లడ్డు కల్తీపై మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశానుసారంప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లడ్డు కల్తీపై సిట్ విచారణ జరిపేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఇప్పటికే సీటును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారని అయితే ఇది పూర్తిస్థాయిలో నిక్కు తీర్చాలంటే తప్పనిసరిగా సిబిఐ లేదా సుప్రీంకోర్టు జడ్జి ద్వారా గాని విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండ కొరకు సుగుణ, సర్పంచ్ పల్లికొండ ప్రతాప్, ఎంపీటీసీ సభ్యులు శివ, నాయకులు మస్తాన్, బషీర్, గండవరపు సూరి, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట సుబ్బయ్య, మండలంలోని పలు పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకాణిని కలిసిన మాజీ ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని శనివారం మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి కలసి అభినందించారు.ఈ మేరకు ఆయన నెల్లూరు నగరంలో మాజీ మంత్రి కాకాని నివాసంకు చేరుకొని అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి,సిహెచ్ హరిబాబు యాదవ్, మంగళ్లపూడి శ్రీకాంత్ రెడ్డి, షేక్ హంషీద్ అలీ, సయ్యద్ అలీం,షేక్ అల్లాబక్షు, ఇక్బాల్ బాయ్, యం శ్రీధర్ బాబు, జాకీర్, కొండేటి నరసింహారావు, ముత్తంగి రామయ్య, కల్లూరు లక్ష్మీరెడ్డి,బెల్లంకొండ వెంకయ్య, ఆదిత్య, షాజీద్,తదితరులు ఉన్నారు.

శరన్నవరాత్రి మహోత్సవాలకు ఎంఎల్ఏకు ఆహ్వానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం దేవస్థానంలో అక్టోబర్ 3వ తేది నుండి 12 వ తేది వరకు జరిగే దశరా శరన్నవరాత్రి మహోత్సవాలకు దేవస్థాన ఉప కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ప్రధానార్చకులు సీతారామయ్య స్వాములు వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణను వారి నివాసంలో ప్రసాదాలు అందజెసి ఆహ్వానించి ఆహ్వాన పత్రికలను అందజేసారు.

చంద్రబాబు బుద్ధి మారాలని కాకాణి పూజలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఇంచార్జి ఆనం విజయ్ కుమార్రెడ్డితో కలిసి ప్రాయశ్చిత్త పూజాలు నిర్వహించినమాజీ మంత్రి ఉమ్మడినెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకల్తీ నెయ్యితో తిరుమల లడ్డు తయారు చేశారంటూ చంద్రబాబు నోటికొచ్చినట్టు ఆరోపణలు చేశాడు. చంద్రబాబు అసత్య ప్రచారంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి.లడ్డులో కల్తీ నెయ్యి లేదంటూ సాక్షాత్తు టీటీడీ ఈవో శ్యామలరావే చెప్పారు.చంద్రబాబు చేసిన పాపానికి ప్రాయశ్చిత్త పూజా కార్యక్రమాలు చేస్తున్నాం. భారతదేశంలోనే కాకుండా దేశ, విదేశాలలోఉన్న హిందూ మతస్తులు, వెంకన్న భక్తులకు వాస్తవాలు వెలుగచూడాలన్నా సందేహాలు నివృత్తి కావాలన్నా,చంద్రబాబు నాయుడు అధీనంలో ఉన్న దర్యాప్తు సంస్థల ద్వారా కాకుండా, స్వయం ప్రతిపత్తి కలిగిన కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న సంస్థల ద్వారానే విచారణ జరిపించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి తిరుమలవెళ్లి శ్రీవారిని దర్శించుకుంటారంటేనే, చంద్రబాబుకు వెన్నులో వణుకు మొదలైంది. చంద్రబాబు కల్తీనెయ్యి వాడారంటూ అసత్యప్రకటనలు చేసి గబ్బు పట్టడంతో, కల్తీ నెయ్యి అంశాన్ని డైవర్ట్ చేయడానికి డిక్లరేషన్ ను తెరపైకి తీసుకొని వచ్చాడు. నెల్లూరు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్ననాయకులు,కార్యకర్తలు,ఆలయ నిర్వాహకులు అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి

ఆలయహుండీ లెక్కింపు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసి యున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానమునకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు విచ్చేసి పూజలు చేస్తుంటారు భక్తులు స్వామి వారికి వివిధ రూపాలలో ఆదాయం రూ7.04.120 వచ్చినట్లు అలాగే మండలంలోని వలేటివారిపాలెం గ్రామానికి చెందిన ఓలేటి నాగేశ్వరరావు దంపతులు ఆదిలక్ష్మి స్వామివారి అన్నదాన కార్యక్రమానికి రూ 1.12.200 ను ఇచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి స్వామి డిప్యూటీ కమిషనర్ కెవి సాగర్ బాబు తెలియజేశారు

వి ఎస్ యూ లో ఘనంగా గుర్రం జాషువ జయంతి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని శ్రీ పొట్టి శ్రీరాములు భవనంలో గుర్రం జాషువ జయంతి సందర్భంగా, ఉపకులపతి ఆచార్య ఎస్ విజయ భాస్కర రావు గుర్రం జాషువ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ "గుర్రం జాషువ తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేక స్థానం కలిగిన మహానుభావులు అన్నారు. వారి కవిత్వం మరియు సాహిత్య కృషి తెలుగు భాష మరియు సంస్కృతి కోసం అమితంగా విలువైనది" అని తెలిపారు. "వారి రచనల ద్వారా సమాజానికి ఇచ్చిన సందేశాలు ఇంకా ప్రస్తుత కాలంలో సంబంధం ఉన్నవిగా ఉన్నాయి. విద్యార్థులు, యువతకు వారికి నిదర్శనంగా ఉండాలి"అని జోడించారు. కార్యక్రమంలో అంతర్జాతీయకవి డా. పెరుగు రామకృష్ణని, ప్రసిద్ధ రచయిత డా.టేకుమళ్ళ వెంకటప్పయ్యని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావుసిబ్బందితో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. విజయ, తెలుగు శాఖ విభాగాధిపతి డాక్టర్యం త్యాగరాజు, తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ టివిమల, డాక్టర్కె.లక్ష్మీనారాయణ రెడ్డి, డాక్టర్ వి. వెంకటేశ్వలు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషక్ మహన్ మాసోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సిడి పిఓ సునంద పర్వేక్షణలో జరుగుతున్న పోషక్ మహన్ మాసోత్సవాలలో రాపూరు మండలంలోని గోనుపల్లి సేక్టర్ పరిధి లోని ఏపూరు గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ అద్వార్యాన శనివారం పోషకాహార మహోత్సవాల కార్యక్రమంలో గర్భవతులకు, బాలింతలకు, కిశోరి బాలికలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం జరిగింది

ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో

పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలపై చర్చ

విశాలాంధ్ర- నెల్లూరు: ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో "బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (పెద్ద కలలు: మీ ఊహలకు రెక్కలు తొడగండి)" అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో 8 ప్యానెల్ చర్చకు మందిరా బేడి, ప్రకాశ రావు (మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్ (డిఎం - నిమ్హాన్స్), రెవ. రోహన్ డి అల్మేడా (ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠశాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో "ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్" (పిల్లల ఊహను ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత) అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేది ప్రాథమిక అంశంగాఎలా నిలుస్తుంది,అది సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది, కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సవాళ్లను అధిగమించడంలో వారికిఏవిధంగా సహాయపడుతుందనే అంశాలను ప్యానెల్ చర్చించింది.

లడ్డూను కల్తీ చేసి అపచారానికి ఒడిగట్టారు

విశాలాంధ్ర-కావలి: పరమ పవిత్రమైన తిరుమల, తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూను కల్తీ చేసి గత ప్రభుత్వం అపచారానికి వడికట్టిందని కావలి పట్టణ తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ఆరోపించారు. శనివారం కావలిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ సీనియర్ నాయకులు తిరువీధి ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు. డబ్బు కోసం ఏదైనా చేసే సిద్ధహస్తుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. లడ్డులో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు ఈరోజు గుడులు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని ఎన్నో దేవాలయాల్లో అపచారాలు జరిగాయని, ఏనాడు సంప్రోక్షణ జరపలేదని అన్నారు. ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామికి, కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామికి తేడా తెలియకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్, అర్షియా బేగం, ఆత్మకూరి నాగరాజు, మంచాల ప్రసాద్, కోట వెంకట్, కావేటి చిన్నకోటయ్య, రఫీ అహ్మద్, ఏటూరి శివ కుమార్, టిఎన్ టియుసి శాంతి కుమార్, టిఎన్ఎస్ఎఫ్ శివ, కమ్మిశెట్టి రమణయ్య, వల్లేరి వెంకట కిరణ్, అక్కిల గుంట సూర్య ప్రకాష్, దేవరాల సురేష్, జనసేన నాయకులు మన్నేపల్లి రిషికేష్, తదితరులు పాల్గొన్నారు..